మరో ప్రజా సంకల్పం

శుక్రవారం, 09 అక్టోబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 4

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.

> వివేకాను ఒక్కసారి హత్య చేస్తే.. ఆయన మరణాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు పదేపదే రాజకీయ హత్య చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓవైపు హత్య కేసులో నిందితులు.. మరోవైపు ఈడీ, సీబీఐ.. ఇంకోవైపు వివేకా కుటుంబ సభ్యులు.. ఇలా మూడు వైపులా చంద్రబాబు మూడు ముక్కలాట ఆడుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హత్య కేసులో ట్రయల్ పూర్తిచేసి దోషులకు శిక్ష పడేలా చూడాల్సింది పోయి, రాజకీయ కక్షసాధింపునకు వాడుకుంటున్నారని వైయస్సార్ సీపీ మండిపడింది. వైయస్ అవినాష్‌రెడ్డికి ఈడీ నోటీసుల నేపథ్యంలో సునీత దంపతులు చంద్రబాబును కలవడం, అంతకుముందు హత్య కేసులో నిందితుడు దస్తగిరి తన భార్యతో కలిసి టీడీపీ కార్యాలయంలో బాబును కలవడం దేనికి సంకేతాలు? అని నిలదీసింది. చంద్రబాబు కుమ్మక్కు, కుట్ర రాజకీయాలపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.



పదేపదే వివేకా హత్య!

కుమ్మక్కు రాజకీయాలతో మరణం తర్వాత కూడా మళ్లీమళ్లీ వివేకా హత్య

ఓవైపు హంతకులు, మరోవైపు ఈడీ, సీబీఐ, ఇంకో వైపు కుటుంబసభ్యులు

వివేకా హత్య కేసుతో చంద్రబాబు మూడు ముక్కలాట

- వెన్నుపోటు బాబు కనుసన్నల్లోనే ఈ కేసు దర్యాప్తు
- ట్రయల్ చేసి, దోషులకు శిక్ష వేయాల్సింది పోయి రాజకీయాలకు వాడకం
- అవినాష్ రెడ్డికి ఈడీ నోటీసుల నేపథ్యంలో వెంటనే సీఎంను కలిసిన సునీత
- దర్యాప్తు సంస్థలను, ఈడీని ఆడిస్తున్నది బాబేనని తేటతెల్లం
- టీడీపీ ఆఫీసులో బాబును కలిసిన ప్రధాన ముద్దాయి దస్తగిరి
- తానే గొడ్డలితో చంపానంటూ టీవీ లైవ్‌లో మాట్లాడిన దస్తగిరి
- మరోవంక తాను రాజకీయాల్లోకి వస్తానంటున్న రెండో నిందితుడు సునీల్ యాదవ్
- దస్తగిరి, నీల్ యాదవ్‌లకు ఆదినుంచీ టీడీపీ అండదండలు, భద్రత
- కడప జిల్లాలో వీళ్ల దందాలు, సెటిల్‌మెంట్లకు అంతేలేదు
- ఒకప్పుడు పూట భోజనానికీ ఇబ్బంది పడేవీళ్లు.. ఇవాళ కాన్వాయ్‌ల్లో షికార్లు
- తామే హత్యచేశామని చెప్పినవారి బెయిల్‌నూ వ్యతిరేకించని వివేకా కుమార్తె
- పైగా సునీత బాగా పోరాడుతున్నారంటూ ఇద్దరు నిందితుల పొగడ్తలు
- విష రాజకీయాలకు చిరునామాగా మారిపోయిన వివేకా కేసు
- చంద్రబాబు కుటిల రాజకీయాలతో మరణం తర్వాత కూడా రోజూ హత్యకు గురవుతున్న వివేకా

వివేకా హత్యపై ఇంకెన్నాళ్లో క్షుద్ర రాజకీయాలు?

మాజీ మంత్రి వైయస్ వివేకానందరెడ్డి హత్య కేసు కుట్ర రాజకీయానికి కేంద్ర బిందువైంది. ఈ కేసు చుట్టూ చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు అనేక ప్రశ్నలకు తావిస్తున్నాయి. ముఖ్యంగా వివేకానందరెడ్డి కుమార్తె వైయస్ సునీత దంపతులు అక్టోబరు 7న ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఇటీవల ఇదే చంద్రబాబును టీడీపీ కార్యాలయంలో వివేకా హత్య కేసులో నిందితుడైన దస్తగిరి తన భార్యతో కలిసి సమావేశమయ్యారు. తాజాగా సునీత దంపతుల భేటీ.. ఈ రెండు పరిణామాలను కలిపి చూస్తే వివేకా కేసు వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే అనుమానాలు బలపడుతున్నాయి. ఒకవైపు వివేకా హత్య కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తులు, మరోవైపు బాధిత కుటుంబ సభ్యులు చంద్రబాబును వేర్వేరుగా కలవడం కుట్ర రాజకీయాలకు నిదర్శనమని విశ్లేషకులు చెబుతున్నారు.

చంద్రబాబు కనుసన్నల్లోనే వివేకా కేసు దర్యాప్తు

వివేకా కేసును రాజకీయంగా వాడుకుంటున్నారని మరోసారి తేలిపోయింది. చంద్రబాబు కనుసన్నల్లో వివేకా కేసు దర్యాప్తు జరుగుతోందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ట్రయల్ చేసి, దోషులకు శిక్ష విధించాల్సింది పోయి రాజకీయ ప్రయో జనాలకోసం చంద్రబాబు వాడుకుం టున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇందులో భాగంగానే వైయస్ అవినాశ్ రెడ్డికి ఈడీ నోటీసుల నేపథ్యంలో ఆగమేఘాలపై సునీత దంపతులు చంద్రబాబును కలిశారన్న విశ్లేషణలు వస్తున్నాయి. దర్యాప్తు సంస్థలను, ఈడీని ఆడిస్తున్నది చంద్రబాబేనని మరోసారి తేటతెల్లమైందని విశ్లేషకులు చెబుతున్నారు.



ఇటీవల పలుమార్లు చంద్రబాబుని కలిసిన సునీత దంపతులు



గత నెల 8 న సీఎం చంద్రబాబుని కలిసేందుకు మంగళగిరి టీడీపీ ఆఫీస్‌కు వచ్చిన దస్తగిరి దంపతులు

ABN ఆంధ్రజ్యోతి



వివేకాను చంపింది మేమే

అవినాశ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జగన్‌రెడ్డి ఒక్కటే.. కేసు సాగకుండా చేస్తున్నారు

ఉన్న సాక్షిని నేనే.. నన్నేమైనా చేస్తారేమోననే భయంతోనే మీడియా ముందుకొస్తున్నా

గవర్నమెంట్ వాళ్ల చేతుల్లోనే.. సీబీఐలాంటి వాళ్లనే కీలుబొమ్మల్లా ఆడిస్తున్నారు 2

వారి ముందు నేనెంత?.. నాకేం జరిగినా సీఎందే బాధ్యత.. అప్రూవర్ దస్తగిరి స్పష్టీకరణ

ABN ఆంధ్రజ్యోతి

రాజకీయాల్లోకి వస్తా

వివేకా హత్యకేసు నిందితుడు సునీల్ యాదవ్



గుంతకల్లు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): తాను త్వరలో రాజకీయాల్లోకి వస్తానని మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు నిందితుడు సునీల్ యాదవ్ అన్నారు. అనంతపురం జిల్లా గుంతకల్లులో ఆదివారం నిర్వహించిన యాదవ ఆత్మీయ సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. యాదవ కులసంఘ సమావేశం నుంచే తన రాజకీయ అరంగేట్రం ప్రారంభమైందన్నారు. వివిధ పార్టీలతో సంప్రదింపులు జరుగుతున్నాయని, తన కేసులకూ రాజకీయానికీ ఎటువంటి సంబంధంలేదని అన్నారు. తనపై కేసు మాత్రమే పెట్టారని, కోర్టులో ఇంకా విచారణ ప్రారంభం





పదేపదే వివేకా హత్య!

బాబు మూడు ముక్కలాట

అటు వివేకా కుటుంబ సభ్యులతో, ఇటు వివేకాను తామే హత్యచేశామని చెప్పిన ప్రధాన ముద్దాయిలతో, మరోవైపు ఈడీని ప్రభావితం చేస్తూ వివేకా కేసులో చంద్రబాబు మూడు ముక్కలాడుతున్నారన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. వివేకా హత్యకేసులో ప్రధాన ముద్దాయి దస్తగిరి మొన్న ఇదే చంద్రబాబును పార్టీ ఆఫీసులో కలిశాడు. తన భార్యతో కలిసి మరీ చంద్రబాబుతో దస్తగిరి భేటీ అయ్యాడు. తానే గొడ్డలితో చంపానంటూ టీవీ లైవ్‌లో మాట్లాడిన దస్తగిరి.. వైయస్.సునీత గొప్పగా పోరాడుతున్నారంటూ మీడియా కాన్ఫరెన్స్‌లో చెప్పాడు. ఈ కుమ్మక్కు, కుట్ర రాజీయాలు చూసి ప్రజలు విస్తుపోతున్నారు.

తానే నరికానని చెప్పిన వ్యక్తికి భద్రతా?

తానే గొడ్డలితో నరికానని చెప్పిన దస్తగిరికి టీడీపీ అండదండలు, ఆర్థిక చేయూత, సెటిల్మెంట్లకు భరోసా కల్పించి అరాచకాలు సృష్టిస్తున్నా ఇవేవీ సునీతకు కనిపించడం లేదు. మరో నిందితుడు సునీల్ యాదవ్ రాజకీయ ప్రవేశం చేస్తానంటున్నాడు. ఇలా నిందితులకు టీడీపీ అండతో భద్రత, ఖరీదైన వాహనాలు సమకూరుతున్నాయి. చంద్రబాబు అండతోనే కడప జిల్లాలో వారి దందాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయన్న ఆరోపణలున్నాయి. ఒకప్పుడు పూట భోజనానికీ ఇబ్బంది పడేవీళ్లు, ఇవాళ కాన్వాయ్‌లు నడుపుతున్న తీరు చూసి స్థానికులు, రాష్ట్ర ప్రజానీకం ముక్కున వేలేసుకుంటున్నారు.

నిందితుల బెయిల్ ను వ్యతిరేకించని సునీత

తామే వివేకాను హత్యచేశామని చెప్పినవారి బెయిల్‌నూ కుమార్తె సునీత వ్యతిరేకించకపోవడాన్ని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. బహిరంగంగా, బాహాటంగా హల్ చల్ చేస్తున్నా.. వారి బెయిల్ రద్దును సునీత కోరకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివేకా కేసులో ఇప్పటివరకూ 15కుపైగా పిటిషన్లు వేసిన సునీత.. వీరి విషయంలో మాత్రం ఒక్క పిటిషన్‌కూడా వేయకపోవడాన్ని తప్పుపడుతున్నారు. పైగా సునీత బాగా పోరాడుతున్నారంటూ ఇద్దరు ప్రధాన నిందితుల పొగడ్తలు, వివేకాను తామే చంపామన్న నిందితులు సునీతను పొగుడుతూ ప్రెస్‌మీట్లు చూస్తే కుట్రలకు, విష రాజకీయాలకు చిరునామాగా ఈ కేసు మారిపోయిందన్న రూడీ అవుతోందని విశ్లేషకులు స్పష్టీకరిస్తున్నారు. చంద్రబాబు రాజకీయ కుట్రలకు, హత్యకేసుపై కుమ్మక్కు రాజకీయాలతో మరణం తర్వాత కూడా ప్రతిరోజూ వివేకానందరెడ్డి హత్యకు గురవుతున్నారన్న విశ్లేషణలు వస్తున్నాయి.

ట్రయల్ ఎందుకు ముందుకు సాగడం లేదు?

జూలై 2026లో ప్రత్యేక సీబీఐ న్యాయస్థానానికి సమర్పించిన వాదనల్లో, ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరం లేదని సీబీఐ స్పష్టం చేసింది. సమగ్ర దర్యాప్తు పూర్తయిందని, సునీత దాఖలు చేసిన తదుపరి దర్యాప్తు పిటిషన్‌ను తిరస్కరించి ట్రయల్‌ను వేగవంతం చేయాలని కోరింది. పునరావృత పిటిషన్ల కారణంగా అభియోగాల ఖరారులో జాప్యం జరుగుతోందని కూడా సీబీఐ పేర్కొంది. దర్యాప్తు పూర్తయిందని సీబీఐ చెబుతున్నప్పుడు, న్యాయస్థానంలో సాక్ష్యాలను పరిశీలించి దోషులను నిర్ధారించే ప్రక్రియను వేగవంతం చేయడమే ప్రాధాన్యం కావాలి కదా? నిందితులపై అభియోగాలు నిరూపితమైతే శిక్షలు పడాలి కదా? రాజకీయ సమావేశాలు, ఆరోపణలు, ప్రత్యారోపణలతో కేసును మరింత సంక్లిష్టం చేయడం వల్ల ఎవరికి ప్రయోజనం?

కేసును 2029 ఎన్నికల వరకు సాగదీయడమే చంద్రబాబు లక్ష్యం అన్నట్టుగా తయారైందన్న విమర్శలు వస్తున్నాయి.

కోర్టులో కేసు ఉంటే ఈ కామెంట్లేంటి?

కేసు న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి రాజకీయ వేదికలపై నేరానికి బాధ్యులెవరో నిర్ణయిస్తున్నట్లుగా మాట్లాడటం ఏంటని వైయస్సార్ సీపీ మండిపడింది. కడప జిల్లా పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు తాను చేసిన కార్యక్రమాలు చెప్పుకోవడానికి ఏమీ లేక వైయస్ జగన్ పై ఆరోపణలు గుప్పించారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ఈ ప్రశ్నలకు బదులేది?

- **వివేకా హత్య కేసులో చంద్రబాబు పాత్రపై ప్రశ్నలకు సమాధానాలు చెబుతారా?**
- **దస్తగిరి దంపతులు చంద్రబాబును ఎందుకు కలిశారు? ఆ సమావేశంలో ఏ అంశాలు చర్చించారు?**
- **సునీత దంపతులతో జరిగిన భేటీ ఉద్దేశమేమిటి?**
- **ఈ సమావేశాల్లో కేసు దర్యాప్తుకు సంబంధించిన అంశాలేవైనా ప్రస్తావనకు వచ్చాయా?**
- **దస్తగిరి, సునీల్ యాదవ్‌లకు టీడీపీ నాయకులతో ఉన్న సంబంధాలేమిటి?**
- **వారి ఆర్థిక వ్యవహారాలపై వచ్చిన ఆరోపణలను ప్రభుత్వం పరిశీలిస్తుందా?**
- **దర్యాప్తు సంస్థల స్వతంత్రతకు ప్రభుత్వం హామీ ఇస్తుందా?**

కాంగ్రెస్‌లో ప్రచారం.. టీడీపీ నుంచి జడ్పీ పీఠం?

గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ప్రచారం చేసిన వైయస్ సునీత దంపతులు ఇప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబుకు రాజకీయంగా దగ్గరయ్యారన్న చర్చ జరుగుతోంది. ఈ పరిణామాల మధ్య సునీత కుటుంబానికి జడ్పీ చైర్మన్ పదవి కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. సునీత భర్త రాజశేఖరరెడ్డి సోదరుడు శివప్రకాష్‌రెడ్డి కుమారుడు నరేంద్రరెడ్డి అనురాగ్‌రెడ్డిని వైఎస్సార్ జిల్లా లింగాల మండలం నుంచి టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆయన మండలంలో మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాల్లో ఉన్నారని చెబుతున్నారు. జడ్పీ చైర్మన్ పదవిపై సునీత దంపతుల ప్రతిపాదనకు చంద్రబాబు సానుకూలంగా స్పందించారన్న ప్రచారం నేపథ్యంలో ఈ రాజకీయ కుట్రపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రతిఫలంగానే వివేకా హత్యకేసుపై రోజుకోరకంగా సునీతతో చంద్రబాబు మాట్లాడిస్తున్నారని చెబుతున్నారు.

హామీల ఎగవేత.. డైవర్షన్ ఎత్తుగడ

చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అయ్యింది. తాను అధికారంలోకి వస్తే ప్రజలకు సంపద పంచుతానన్నారు. కానీ, ఈ రెండున్నరేళ్ల కాలంలో ఆయన ప్రజలకు, రాష్ట్రానికి అబద్ధాలు, మోసాలు, వెన్నుపోట్లు, స్కాములు, జంగిల్ రాజ్ అరాచకాలు తప్ప... ఇంకేం పంచలేదు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు అటకెక్కించారు. చంద్రబాబు ఏ జిల్లాలో ఏ మీటింగ్ చూసినా మీకు ఆత్మస్తుతి, పరనింద ఈ రెండే కనిపిస్తాయి. పిట్టకథలు, కట్టుకథలు, తప్పుడు మాటలు, అబద్ధాలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద నిందలు, తప్పుడు ఆరోపణలు ఇవి మాత్రమే కనిపిస్తాయి. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా డీఎస్సీ పరీక్షలు లేకుండానే టీచర్ పోస్టులు ఇచ్చారు. తప్పుడు సర్టిఫికెట్లతో పోస్టులు అమ్ముకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠాలు చెప్పన్న ఉపాధ్యాయుల గౌరవానికి మచ్చ తెచ్చారు. ఈ స్కాం ఎలా జరిగిందో, టీచర్ పోస్టులను ఎలా అమ్ముకున్నారో, సాక్ష్యాలు, ఆధారాలు బయటపడ్డాయి. లోకేష్ రాజీనామా చేయలేదు, సీబీఐ ఎంక్వైరీ వేయలేదు. అధికారంలోకి వస్తే ఉద్యోగులను గొప్పగా చూసుకుంటానంటూ హామీ ఇచ్చి, ఇవాళ ప్రతి ప్రభుత్వ ఉద్యోగినీ రోడ్డుమీదకు లాగుతున్నారు. మేనిఫెస్టోలో పెట్టినట్టుగా పీఆర్సీ లేదు, ఐ.ఆర్. లేదు. మొన్నటివరకూ డీఏల కోసం ఉద్యోగులు ఆందోళన మార్గం పట్టారు. చివరకు రెండు డీఏలు ఇస్తానని మెలిక పెట్టారు. ఈ రెండున్నరేళ్లుగా చంద్రబాబు రెండు సీరియల్స్ నడుపుతున్నారు. ఒకటి వివేకానందరెడ్డి కేసు, రెండోది అక్రమ లిక్కర్ కేసు. ఈ రెండు సీరియళ్లను తాను ఎక్కడ కావాలంటే అక్కడ ప్రదర్శిస్తున్నారు. ఎప్పుడు కావాలంటే అప్పుడు మొదలు పెడతారు. ఎప్పుడైనా ఈ రెండు సీరియల్స్ సశేషమే. ఈ కేసులను 2029 ఎన్నికల దాకా ప్రచారం చేసుకోవడం, రాజకీయ లబ్ధి పొందేందుకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



34 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలను నిలువునా ముంచిన చంద్రబాబు!

- సుప్రీంకోర్టు తీర్పుతో కూటమి ప్రభుత్వ నయవంచన బట్టబయలు
- మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ధ్వజం



శ్రీకాకుళం: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం, ఆ హామీ అమలులో విఫలమైందని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు విమర్శించారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నలు తలెత్తాయని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై న్యాయపరమైన అంశాలు తెలిసి కూడా హామీ ఇచ్చి, కోర్టుల్లో నిలవని జీవోలు తీసుకొచ్చి బీసీలను మభ్యపెట్టారని ఆరోపించారు. శ్రీకాకుళంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ధర్మాన, బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు ఓటర్ల జాబితాల తయారీలోనూ పారదర్శకత అవసరమని పేర్కొన్నారు. ప్రెస్‌మీట్‌లో ధర్మాన ప్రసాదరావు ఏమన్నారంటే..

బీసీ రిజర్వేషన్లపై కాలయాపన ఎందుకు?

రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న న్యాయపరమైన పరిమితి తెలిసి కూడా చంద్రబాబు 34 శాతం రిజర్వేషన్ల హామీని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. బీసీలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే చట్టబద్ధమైన ప్రక్రియను ముందుగానే పూర్తి చేయాలి. ఒకసారి ఏకసభ్య కమిషన్ అంటారు.. మరోసారి కుటుంబ వివరాల లెక్కలంటూ కొత్త పద్ధతులు తీసుకొస్తారు. ఇవన్నీ న్యాయస్థానాల్లో నిలుస్తాయా లేదా అన్నది ముందే ఆలోచించాల్సింది. చట్టం నిర్దేశించిన ప్రకారం కమిషన్ ఏర్పాటు చేసి సమగ్ర అధ్యయనం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అధికారుల హెచ్చరికలను పట్టించుకోకుండా జీవోలు జారీ చేసి, హైకోర్టు, సుప్రీంకోర్టు వరకు వెళ్లి ప్రజాధనాన్ని ఖర్చు చేయడం ఎందుకు? బీసీలను మభ్యపెట్టేందుకు ప్రయత్నించకుండా, వారికి న్యాయం చేయాలి. చేసిన తప్పులకు చంద్రబాబు రాష్ట్రంలోని బీసీలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి."

పారదర్శక ఓటర్ల జాబితాలు అవసరం

కుటుంబ వివరాలు సేకరించి లెక్కలు చూపించడం మాత్రమే బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించడానికి సరిపోదు. చట్టం నిర్దేశించిన నిబంధనల ప్రకారం కమిషన్ ఏర్పాటు చేసి, పారదర్శకమైన సమగ్ర సర్వే నిర్వహించాలి. ఆ నివేదిక ఆధారంగా అవసరమైన చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే హామీని అమలు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు రావాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఓటర్ల జాబితాల తయారీలోనూ నిర్లక్ష్యం ఉండకూడదు. బీసీలకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి. స్థానిక సంస్థల ఎన్నికలను సక్రమంగా నిర్వహించి, బీసీలకు న్యాయం చేయాలి.

బీసీలకు రిజర్వేషన్లపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదు?

అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల గురించి ప్రచారం చేసుకున్న చంద్రబాబు, బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల విషయంలో ఎందుకు అదే చొరవ చూపలేదు? కేంద్రంలో ఎన్డీయే భాగస్వామిగా ఉండి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదు? బీసీలకు న్యాయం చేస్తామని చెప్పి, ఎన్నికల తర్వాత న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే జీవోలు తీసుకురావడం ఏ విధమైన చిత్తశుద్ధి? వైయస్ జగన్ హయాంలో బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాం. కేబినెట్, రాజ్యసభ, కార్పొరేషన్ చైర్మన్లు, మేయర్లు, జడ్పీ చైర్మన్లు, స్థానిక సంస్థల్లో వారికి అవకాశాలు కల్పించాం. పార్టీ పరంగా సీట్లు ఇవ్వడం వేరు.. చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించడం వేరు. బీసీలకు జరిగిన అన్యాయానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

- బీసీలకు చంద్రబాబు చేసిన ద్రోహం బహిర్గతం
- 34 శాతం రిజర్వేషన్ల హామీని అమలు చేయకుండా బీసీలకు వెన్నుపోటు
- మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఫైర్



రాజమండ్రి రూరల్: బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం, ఆ హామీ అమలులో చట్టబద్ధమైన ప్రక్రియను పూర్తి చేయకుండా కాలయాపన చేసిందని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నలు లేవనెత్తిందని పేర్కొన్నారు. అమరావతికి చట్టబద్ధత కోసం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల గురించి ప్రచారం చేసుకున్న చంద్రబాబు, బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల విషయంలో ఎందుకు అదే చొరవ చూపలేదని నిలదీశారు. శుక్రవారం రాజమండ్రి రూరల్‌లోని వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రెస్‌మీట్‌లో చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఏమన్నారంటే..

అమరావతిపై శ్రద్ధ.. బీసీల రిజర్వేషన్లపై నిర్లక్ష్యమా?

అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలంటూ ప్రచారం చేసుకున్న చంద్రబాబు, బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కోసం ఎందుకు అదే ప్రయత్నం చేయలేదు? ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను కలిసినప్పుడు బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ఎందుకు బలంగా ప్రస్తావించలేదు? కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి భాగస్వామిగా ఉండి కూడా బీసీలకు న్యాయం చేయడానికి ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదు? బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి, ఇప్పుడు వారినే నిర్లక్ష్యం చేయడం అన్యాయం. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచినట్టే, టీడీపీని గెలిపించిన బీసీలకు కూడా చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు.

16,800 పోస్టుల నష్టానికి బాధ్యత ఎవరిది?

బీసీలకు న్యాయం చేస్తామని చెప్పి, ఎన్నికలు సమీపిస్తున్న వేళ రిజర్వేషన్ల పేరుతో రాజకీయ ప్రచారం చేస్తున్నారు. న్యాయపరమైన అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోకుండా జీవోలు జారీ చేసి కాలయాపన చేశారు. హైకోర్టు తీర్పుల తర్వాత కూడా బీసీలకు న్యాయం చేసే దిశగా చట్టబద్ధమైన చర్యలు తీసుకోలేదు. 16,800 పోస్టులు పోయాయని వైయస్ఆర్‌సీపీపై నిందలు వేస్తున్నారు. ఈ పోస్టుల అంశంలో బీర్రు ప్రతాప్‌రెడ్డి పాత్రపై కూడా సమాధానం చెప్పాలి. బీసీ మంత్రులను ముందుపెట్టి బీసీలకే అన్యాయం జరిగే పరిస్థితి ఎందుకు తీసుకొచ్చారు? బీసీలకు జరిగిన నష్టంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలి.

చట్టబద్ధమైన రిజర్వేషన్లు కావాలి

పార్టీ పరంగా బీసీలకు సీట్లు ఇవ్వడం వేరు, చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించడం వేరు. వైయస్ జగన్ హయాంలో పార్టీ పరంగా బీసీలకు 40 శాతం ప్రాధాన్యత కల్పించాం. కానీ మేం కోరుతున్నది స్థానిక సంస్థల్లో చట్టబద్ధమైన రిజర్వేషన్లు. ప్రత్యేక కమిషన్ నివేదికను బహిర్గతం చేసి, అవసరమైన అధ్యయనం పూర్తి చేసి, శాసనసభలో చర్చించి, చట్టబద్ధమైన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలి. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 34 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. బీసీలకు జరిగిన అన్యాయంపై చంద్రబాబు బహిరంగ చర్చకు రావాలి. చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించే వరకు వైయస్ఆర్‌సీపీ బీసీల తరఫున పోరాడుతుంది.

ఆక్వా ఫీడ్‌పై భారం హేయం

- టన్నుకు రూ.11 వేలు పెంచడం దారుణం : వడ్డి రఘురాం



తాడేపల్లిగూడెం: ఆక్వా ఫీడ్‌పై మరోసారి ధరల భారం పడిందని, టన్నుకు రూ.11 వేలు పెంపు హేయం అని తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైయస్సార్‌సీపీ సమన్వయకర్త, అప్సడా మాజీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఆక్వా రంగాన్ని ఉద్దేశపూర్వకంగా తీవ్ర సంక్షోభంలోకి నెడుతోందని ఆయన ధ్వజమెత్తారు. ఫీడ్ కంపెనీలు, ప్రాసెసింగ్ ప్లాంట్లు, హేచరీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ, చిన్న ఆక్వా రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. జగన్ హయాంలో ఆక్వా రంగానికి రక్షణగా తీసుకొచ్చిన చట్టాల ను బలహీనపరుస్తున్న ఈ దుర్మార్గానికి వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతుందని తాడేపల్లిగూడెంలోస్పష్టం చేశారు. ప్రెస్‌మీట్‌లో ఇంకా ఏమన్నారంటే..

చట్టాన్ని నిర్వీర్యం చేసిన జీఓ నెం:180

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఎంతో చిత్తశుద్ధితో ఫీడ్,సీడ్,ప్రొక్యూర్మెంట్, హేచరీలను ఒకే గొడుగు కిందకు తెస్తూ 'అప్సడా చట్టం 2020'ని తీసుకువచ్చారు. కానీ చంద్రబాబు ఆ బలమైన చట్టాన్ని నీరుగార్చేలా జీఓ నెం:180 తీసుకొచ్చారు. కోర్టు ఆదేశాల ప్రకారం ముఖ్యమంత్రి సమక్షంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ధరలపై నిర్ణయం తీసుకోవాలి. కానీ చంద్రబాబు అసలు రైతులతో ఎక్కడైనా ఫిజికల్ మీటింగ్ పెట్టారా? ఒక్క ఆధారమైనా చూపించగలరా? గత ఎనిమిది మాసాల్లోనే రెండు దఫాలుగా రూ.16 పెంచారు. ఇప్పుడు మళ్లీ రూ.11 పెంచుకునేందుకు కుట్రలు పన్ని, మొత్తంగా రూ.27 మేర ఫీడ్ భారాన్ని రైతులపై మోపారు. ఆక్వా రంగానికి సంబంధించి పార్టీలకు అతీతంగా త్వరలోనే ఐక్య వేదికను ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని వడ్డీ రఘురాం స్పష్టం చేశారు.

విభేదాలు పక్కనపెట్టి సమన్వయంతో పనిచేయాలి



- వైయస్ఆర్‌సీపీ నేత చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

తిరుపతి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమష్టిగా సిద్ధమై, ప్రతి ఎన్నికలో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ నేత చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకం, తణపల్లి పంచాయతీలకు చెందిన పార్టీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఎన్నికల సన్నద్ధత సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఎన్నికలోనూ బలమైన అభ్యర్థులను బరిలోకి దించాలని సూచించారు. పోటీ చేయాలనుకునే ఆశావహులు నామినేషన్లకు అవసరమైన ధ్రువపత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కోరారు. వైయస్ఆర్‌సీపీ అభ్యర్థుల విజయాన్ని అడ్డుకునేందుకు టీడీపీ కుట్రలు, కుతంత్రాలకు పాల్పడే అవకాశం ఉందని హర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు. అక్రమ కేసులు, దాడులు, దౌర్జన్యాలను పార్టీ శ్రేణులు సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.

పదే పదే అబద్ధాల ప్రచారం

- ఇదే చంద్రబాబు పాలన
- నందమూరి లక్ష్మీపార్వతి ధ్వజం



తాడేపల్లి: గతంలో చేపట్టిన పనులకే మళ్లీ ప్రారంభోత్సవాలు చేస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలును పక్కనపెట్టి ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతి మండిపడ్డారు. పింఛన్లు, బీసీ రిజర్వేషన్లు, భోగాపురం విమానాశ్రయం, రైతులు, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారు. హామీల అమలుపై సమాధానం చెప్పాలని, వైయస్ జగన్ పాలనపై బహిరంగ చర్చకు రావాలని చంద్రబాబుకు సవాల్ విసిరారు. శుక్రవారం వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆమె మాట్లాడారు. ఇంకా ఏమన్నారంటే...

పని తక్కువ.. ప్రచారం ఎక్కువ..

ఒకే పింఛన్ పథకాన్ని 22 సార్లు ప్రారంభించడమేనా అభివృద్ధి? కొత్త పింఛన్లు ఇవ్వకుండా, పాత పింఛన్లలో లబ్ధిదారులను తగ్గిస్తూ ప్రచారానికి పెద్దపీట వేస్తున్నారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల్లో ఒక్కటైనా పూర్తిస్థాయిలో అమలు చేశారా? గ్యాస్ సబ్సిడీ సహా ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటి? స్థానిక సంస్థల ఎన్నికల వేళ 34 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో రాజకీయ ప్రచారం చేస్తున్నారు. బీసీలకు నిజంగా మేలు చేయాలంటే చట్టబద్ధమైన పరిష్కారం చూపాలి. వైయస్ జగన్ హయాంలో బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, నామినేటెడ్ పదవులు, పనుల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాం. బీసీ సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే ఆచరణలో చూపించాలి. మంచి జరిగితే తన ఖాతాలో వేసుకుని, సమస్యలు వస్తే అధికారులపై నెపం నెట్టడం చంద్రబాబుకు పరిపాటిగా మారింది.



ప్రొటెక్షన్ వాల్ పనులు త్వరగా పూర్తి చేయాలి

■ మాజీ ఎమ్మెల్యే కోరముట్ల

రైల్వేకోడూరు: వరదల నుంచి ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు చేపట్టిన గుంజునేరు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేయాలని వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రైల్వేకోడూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కోరముట్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నరసరాంపేట ఏటి పరివాహక ప్రాంతంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. గతంలో వరదల కారణంగా పలు ఇళ్లు కొట్టుకుపోవడం, ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీయాల్సిన పరిస్థితులు ఎదురుకావడంతో, గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.40 కోట్ల వ్యయంతో గుంజునేరు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు కోరముట్ల తెలిపారు. అయితే ప్రస్తుతం పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

శాంతినగర్ బ్రిడ్జి నుంచి నరసరాంపేట పాత కోర్టు వరకు నడుచుకుంటూ వెళ్లి నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యతను పరిశీలించారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదినేని వెంకట్‌రెడ్డి, మందల నాగేంద్ర, భరత్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీహెచ్ రమేష్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సుబ్బరామరాజు, మాజీ జెడ్పీటీసీ రత్నమ్మ, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



■ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి

పల్నాడు జిల్లా: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పిలుపునిచ్చారు. నకరికల్లు వైయస్ఆర్సీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ గజ్జల మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్తులో సముచిత గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేసే కుట్రలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ మోసాలను ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు.

గ్రామాల్లో కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అనంతరం పార్టీ నాయకులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడం ప్రవీణ్‌కుమార్ రెడ్డి, మేడికొండ మస్తాన్ రెడ్డి, భవనం రవీంద్రారెడ్డి, పాలూరి రాజశేఖర్ రెడ్డి, గోపు అంజిరెడ్డి, కొవ్వూరి నర్సయ్య, షేక్ భాషా, షేక్ నన్నేసా, బైరెడ్డి పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో కూటమి సర్కార్‌కు స్థానిక ఎన్నికల్లో పరాభవం తప్పదు

■ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



తిరుపతి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కుప్పంలో కూటమి ప్రభుత్వానికి పరాభవం తప్పదని వైయస్ఆర్సీపీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. కుప్పం మున్సిపాలిటీ ఎన్నికల సన్నద్ధతపై పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ భరత్, వైయస్ఆర్సీపీ నాయకులు హఫీజ్, మోహన్‌రావు, శివకుమార్, రామచంద్రారెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు వ్యక్తిగత ఎజెండాకే ప్రాధాన్యత ఇస్తూ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు రైతులకు వ్యతిరేకిగా వ్యవహరిస్తున్నారని, రైతుల ఆత్మహత్యలను తన మంత్రులతో అవహేళన చేయించిన చరిత్ర ఆయనదని ఆరోపించారు. గత 20 ఏళ్లలో ఎన్నడూ చూడని కరువు పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయని పేర్కొన్నారు.

మదనపల్లి సభలో కరువు పరిస్థితులను ప్రత్యక్షంగా చూసిన చంద్రబాబు, కరువు ప్రాంతాల్లో ఉద్యానవన రంగంపై ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని పెద్దిరెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సైతం ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆరోపించారు. పదేపదే హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న కూటమి ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

■ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 1వ డివిజన్‌లో వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో 'గడప గడపకు వైయస్ఆర్సీపీ' కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పార్టీ నాయకులు పాల్గొని స్థానిక ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్నాయనే పెన్షన్లపై ప్రభుత్వం డ్రామాలు మొదలుపెట్టిందని మల్లాది విష్ణు విమర్శించారు. కొత్త పెన్షన్లు ఎందుకు మంజూరు చేయలేకపోయారని ప్రశ్నించారు. పెన్షన్ల వ్యవస్థను సరళీకరిస్తారా లేదా అన్నది ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన ఏ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని ప్రశ్నించారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కేంద్రానికి నివేదిక ఎందుకు ఇవ్వలేదని మల్లాది విష్ణు నిలదీశారు. కర్ణాటకలో కేంద్ర కరువు బృందాలు పర్యటిస్తుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కరువు పరిస్థితులను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉన్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వైద్యం కోసం ప్రజలు ఎల్ఓసీలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ప్రభుత్వం పదేపదే చెబుతోందని, వాటి వాస్తవ వివరాలను వెల్లడిస్తూ పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ధైర్యంగా కార్పొరేషన్ ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని ఆయన తెలిపారు.

జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

■ వైయస్ఆర్సీపీ యువ నాయకుడు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



నరసన్నపేట: జగనన్న కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని యువ నాయకుడు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరసన్నపేట మండలం రావాడపేటలోని జగనన్న కాలనీని సందర్శించిన ఆయన, స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో తన తండ్రి, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ మంత్రిగా ఉన్న సమయంలో నరసన్నపేట పట్టణ పరిధిలో 28 ఎకరాల భూమిని సుమారు రూ.5.60 కోట్లతో కొనుగోలు చేసి 1,200 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు కృష్ణ చైతన్య తెలిపారు. అలాగే రూ.1.40 కోట్లతో వాటర్ ట్యాంక్ నిర్మాణం, ఇంటింటికీ కుళాయి సదుపాయాల పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం జగనన్న కాలనీవాసులతో పాటు నరసన్నపేట పట్టణ ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. కాలనీలో తక్షణమే తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, స్మశానవాటికకు అవసరమైన స్థల సేకరణను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నరసన్నపేటలో విలువైన భూములు ఆక్రమణలకు గురవుతున్నాయనే ఆరోపణలపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. నరసన్నపేట ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు గర్భిణులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. జగనన్న కాలనీవాసుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

Social Buzz

